# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

శనివారం SATURDAY 3.8.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 59 ‖ వెల (Price) రూ.6.50

చతుర్దశి

శనివారం, సూర్యోదయం: 5-56, సూర్యాస్తమయం: 6-48. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం గ్రీష్మ రుతువు ఆషాఢ మాసం కృష్ణ పక్షం తిథి: చతుర్దశి పగలు 3-51 వరకు. నక్షత్రం: పునర్వసు పగలు 11-59 వరకు, తదుపరి పుష్యమి. వర్జ్యం: రాత్రి 8-28 నుంచి రాత్రి 10-10 వరకు. రాహుకాలం: ఉదయం 9-09 నుంచి ఉదయం 10-45 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 5-57 నుంచి ఉదయం 7-39 వరకు. అమృతకాలం: ఉదయం 9-28 నుంచి ఉదయం 11-08 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


## బాక్సింగ్ బౌట్‌పై లింగ వివాదం



'ఆమె' పోటీల్లోకి 'అతడు'

ఇమానె ఖలీఫ్‌ను ఐవోసీ అనుమతించడంపై ప్రపంచవ్యాప్తంగా విమర్శల వెల్లువ

› 12

## మూడో మెడల్ లోడింగ్..



ఒలింపిక్స్‌లో 25 మీటర్ల పిస్టల్ ఈవెంట్ ఫైనల్‌కు మను భాకర్

› 12

# జాబ్‌లెస్ క్యాలెండర్

## ఎన్ని పోస్టులు నింపుతామో చెప్పకుండానే సర్కార్ ప్రకటన

## నోటిఫికేషన్, పరీక్షా తేదీలూ లేకుండా అసెంబ్లీలో విడుదల

- చట్టబద్ధత కల్పించకుండానే తూతూమంత్రంగా ప్రకటన
- గ్రేడ్-2 ల్యాబ్ టెక్నీషియన్ పరీక్షకు ప్రిపరేషన్ టైమ్ ఏది?
- అర్హత పరీక్ష టెట్‌ను కూడా క్యాలెండర్‌లోనే కలిపేసింద్రు
- యూపీఎస్సీ తరహా అంటే ఇదేనా?.. నిరుద్యోగుల ప్రశ్న
- వివరాలుంటేనే జాబ్ క్యాలెండర్ అంటారని విమర్శలు



సభలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తున్న భట్టి

> **మేం అధికారంలోకి రాగానే తొలి ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు భర్తీచేస్తాం. ఏ ఉద్యోగాన్ని ఎప్పుడు భర్తీ చేస్తామో.. ఏ తేదీన పరీక్ష నిర్వహిస్తామో యూపీఎస్సీ తరహా జాబ్ క్యాలెండర్‌ను ప్రకటిస్తాం. జూన్ 2నాటికి అన్ని శాఖల్లోని ఖాళీలతో జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించి, సెప్టెంబర్ 17లోపు నియామకాలు పూర్తిచేస్తాం. జాబ్ క్యాలెండర్‌పై అసెంబ్లీలో చర్చించి చట్టబద్ధత కల్పిస్తాం.**
>
> **-అసెంబ్లీ ఎన్నికల ముందు నిరుద్యోగులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీ ఇది.**

హైదరాబాద్, ఆగస్టు 2 (నమస్తే తెలంగాణ) : 'అదిగో జాబ్ క్యాలెండర్.. ఇదిగో జాబ్ క్యాలెండర్' అంటూ నిరుద్యోగులను ఊరించిన రేవంత్‌రెడ్డి సర్కారు, తాజాగా ఖాళీల వివరాల్లేని.. నోటిఫికేషన్, పరీక్షల తేదీల్లేని జాబ్ క్యాలెండర్‌ను అసెంబ్లీలో శుక్రవారం ప్రకటించి ఉసూరుమనిపించింది. జాబ్ క్యాలెండర్‌లో మొత్తం 20 రకాల షెడ్యూళ్లను ప్రకటించగా వీటిలో అర్హత పరీక్ష అయిన టెట్ రెండు సార్లు ఉన్నది. మిగతా 18లో గ్రూప్ -1, 2, 3 నోటిఫికేషన్లు గతంలో జారీ అయినవే కావడం గమనార్హం. పరీక్షలు మాత్రమే నిర్వహించాల్సి ఉన్న వీటిని కూడా కొత్త జాబ్ క్యాలెండర్‌లో ప్రకటించి కాంగ్రెస్ సర్కారు తన ఖాతాలో వేసుకున్నది. యూపీఎస్సీ ఏటా జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తుంది. నోటిఫికేషన్ తేదీ, దరఖాస్తు గడువు, రాత పరీక్ష తేదీ లాంటి పూర్తి వివరాలు అందులో పొందుపరుస్తుంది. కానీ రేవంత్ సర్కారు ప్రకటించిన › 2వ పేజీలో

### 'క్యాలెండర్ బోగస్'

- నినాదాలతో దద్దరిల్లిన అసెంబ్లీ
- సభలో జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసిన డిప్యూటీ సీఎం
- చర్చకు పట్టుబట్టిన బీఆర్ఎస్..
- ససేమిరా అన్న అధికారపక్షం
- 2 లక్షల ఉద్యోగాలని చెప్పి 2 పోస్టులైనా చూపలేదు: కేటీఆర్
- సభలో ప్రకటనపై సమాధానం ఇవ్వాల్సినఅవసరం లేదన్న భట్టి
- సర్కారు వైఖరికి నిరసనగా వాకౌట్ చేసిన బీఆర్ఎస్

### సీఎంపై సభాహక్కుల నోటీస్

- **విద్యుత్తు మీటర్లపై సభను తప్పదోవ పట్టించారు**
- **మహిళా సభ్యులను రేవంత్ అవమానపరిచారు**
- **అసెంబ్లీ స్పీకర్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిర్యాదు**

› 5

### త్వరలో కొత్త రెవెన్యూ చట్టం

- 2 మండలాల్లో పైలట్ ప్రాజెక్టు: పొంగులేటి
- భూ వివాదాల పరిష్కారానికే ధరణి తెచ్చాం
- మళ్లా దళారుల రాజ్యం తెస్తే సహించం: పల్లా



## 'ఏయ్.. నీయమ్మ..! తోలుతీస్తా.. నా కొడకా!'

- గౌరవ సభలో దానం బూతులు
- 'అంతు తేలుస్తా' అంటూ హెచ్చరిక
- జుగుప్సాకర వ్యాఖ్యలతో అవాక్కైన సభ
- చర్యలకు పట్టుబట్టిన బీఆర్ఎస్
- అంత జరుగుతున్నా రేవంత్ మౌనం
- 'షేమ్ షేమ్' అంటూ బీఆర్ఎస్ వాకౌట్
- సభ్యుల ఒత్తిడితో చివరికి 'చింతిస్తున్నా'నన్న దానం

› 5

## కలెక్షన్లలో కలెక్టర్లు

- ధరణికి ముందు వీఆర్‌ఏలు, పట్వారీలు వందో రెండొందలు తీసుకునే వాళ్లు
- ఇప్పుడు కలెక్టర్లు కలెక్షన్ కింగులయ్యారు
- ఇష్టానుసారంగా భూములు కాజేశారు
- కాంగ్రెస్ ఎమ్మెల్యే శంకరయ్య వివాదాస్పద వ్యాఖ్యలు

› 5


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb Fresh Chicken | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | | |
|---|---|---|
| ₹ 58 | Ex Farm Live Bird kg: 87 | Dressed with Skin kg: 158 |
| | Retail Live Bird kg: 109 | Skin Less kg: 180 |

Conditions Apply.

Issued in the interest of consumers




నిరుద్యోగులను కాంగ్రెస్ సర్కార్ మోసగించిచడాన్ని నిరసిస్తూ శుక్రవారం సాయంత్రం గన్‌పార్క్‌లోని అమరుల స్థూపం వద్ద ఆందోళనకు దిగిన ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్, హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కోవా లక్ష్మి, మర్రి రాజశేఖర్‌రెడ్డి తదితరులు



## గన్‌పార్కు వద్ద బీఆర్ఎస్ నిరసన

- కాంగ్రెస్ మోసంపై శాసనసభ్యుల ఆందోళన
- నిరుద్యోగుల కోసం పోరాడుతామని వెల్లడి
- ఈడ్చుకెళ్లి అరెస్టు చేసిన పోలీసులు

› 3

# రాహుల్.. అశోక్‌నగర్ వచ్చే దమ్ముందా?

## రేవంత్‌రెడ్డీ.. మొగోడివైతే సెంట్రల్ లైబ్రరీకి రా

## మీరొక్క ఉద్యోగమిచ్చినట్టు నిరూపించినా రాజీనామా

**దుశ్శాసన సభలా మారిన అసెంబ్లీ.. దానం సభ్యత్వాన్ని రద్దు చేయాలి: కేటీఆర్**

**ఇది శాసనసభ చరిత్రలోనే బ్లాక్ డే.. నిరుద్యోగులకు కాంగ్రెస్ సర్కారు ధోకా**

**రాహుల్‌గాంధీ క్షమాపణ చెప్పకుంటే ఢిల్లీకి వెళ్లి నిలదీస్తాం : హరీశ్‌రావు**

హైదరాబాద్, ఆగస్టు 2 (నమస్తే తెలంగాణ) : 'తొమ్మిది నెలల కిందట ఉద్యోగాల పేరిట ఎంత డ్రామా చేసింద్రు..కేసీఆర్ అసలు ఉద్యోగాలే ఇవ్వలేదన్నట్టు తప్పుడు ప్రచారం చేసింద్రు. అధికారంలోకి వస్తే రెండు లక్షల ఉద్యోగాలని పత్రికల్లో ఊదరగొట్టే విధంగా అక్రమ సంపాదనతో కాంగ్రెస్ నాయకులు ప్రకటనలిచ్చింద్రు. రాహుల్ గాంధీని అడుగుతున్న, నువ్వు ప్రామిస్ చేసిన రెండు లక్షల ఉద్యోగాలేవీ?' అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. క్యాలెండర్‌లో తేదీలు మారుతున్నాయని, మరి ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు ఏవని ఎద్దేవాచేశారు. కాంగ్రెస్ వాళ్లు బయట కనబడితే నిరుద్యోగులు తన్నితరిమేసే పరిస్థితి ఉన్నదని దుయ్యబట్టారు. అందుకే నాలుగు కాగితాల మీద ఏది పడితే అది రాసుకొచ్చారని, అది జాబ్ క్యాలెండర్ అని ప్రకటించారని › 3వ పేజీలో


